ఆంధ్రభూమి

Edition: Hyderabad (Andhra Bhoomi)
Date: 6-9-2006 Page No. 5

# ఎల్‌వి ప్రసాద్ స్మారక స్టాంపు

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, సెప్టెంబర్ 5: కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ షకీల్ అహ్మద్ మంగళవారం నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో దాదా సాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ చలన చిత్ర నిర్మాత దివంగత ఎల్‌వి ప్రసాద్ స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. స్టాంపు విడుదల అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి షకీల్ అహ్మద్ మాట్లాడుతూ ఎల్‌వి ప్రసాద్ తన సినీమాలలో సాంఘిక విలువలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. దేశంలోని చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని మంత్రి షకీల్ అన్నారు. చిత్ర పరిశ్రమకు విశిష్ట సేవలు అందించిన అనేక మంది స్మారకార్థం గతంలో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపులను విడుదల చేసిందని ఆయన అన్నారు. ఈ విధానాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఎల్‌వి ప్రసాద్ చిత్ర పరిశ్రమకు అందించిన సేవలను కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి దాసరి నారాయణ రావు కొనియాడారు. చలన చిత్ర రంగ ప్రముఖులు దివంగత చిత్తూరు నాగయ్య, సావిత్రి స్మారకార్థం కూడా పోస్టల్ స్టాంపులను విడుదల చేయాలని దాసరి నారాయణరావు కేంద్ర మంత్రి శకీల్‌కు విజ్ఞప్తి చేశారు. ఎల్‌వి ప్రసాద్ జీవిత చరిత్రపై రాసిన గ్రంధాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి కె. రోశయ్య విడుదల చేశారు.